క్లుప్తంగా

రాత నైపుణ్య పుస్తకాల అందజేత



పుస్తకాలు అందజేస్తున్న ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేట గ్రామానికి చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం కొత్తపేట, గాడుపేట పాఠశాలల విద్యార్థులకు రాత నైపుణ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు అన్నెపు భువనేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పప్పల వెంకటరమణ విద్యలో రాణించడానికి చేతిరాత కీలకమని చెప్పారు. నిరంతరం సాధన వల్లే చేతిరాత మెరుగుపడుతుందన్నారు.

స్వేచ్ఛగా పరీక్షలు రాయాలి



ఎచ్చెర్ల పాఠశాలలో కిట్ అందజేస్తున్న సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న సుమారు 1200 మంది విద్యార్థులకు గురువారం అట్ట, పెన్ను తదితర సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో మొదటి మెట్టుగా భావించే టెన్త్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

షోడశ గుణధాముడు శ్రీరాముడు



వక్తను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: వాల్మీకి రామయణంలో శ్రీరామున్ని 16 గుణాలు కలిగిన వానిగా అభివర్ణించారని అష్టావధాని పైడి హరనాథరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో శ్రీరామ వసంతోత్సవాలలో భాగంగా షోడశ గుణధాముడు శ్రీరాముడు అనే అంశంపై ప్రసంగించారు. ధర్మాచరుడు, సత్య వాక్పరిపాలకుడు, ధృఢవంతుడు, సదాచారుడు, ఇతరుల హితాన్ని కోరేవాడు వంటి లక్షణాలు శ్రీరాముడి సొంతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ గురునాథరావు, నిక్కు అప్పన్న, మందుల మోహనరావు, ఈశ్వరరావు, బాబూరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయికి విశేష పూజలు



పూజలందుకుంటున్న సాయినాథుడు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలో షిరిడీ సాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీనివాసశర్మ నేతృత్వంలో స్వామికి క్షీరాభిషేకాలు చేశారు. ఊయల సేవ అనంతరం ప్రత్యేక హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: పీఎన్‌కాలనీలోని వికాస్ హైస్కూల్‌లో గురువారం ప్రాథమిక చికిత్సపై రెడ్‌క్రాస్ సభ్యులు అవగాహన కల్పించారు. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యత్వంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యుల కె.సత్యనారాయణ, బి.శ్రీధర్, సతీష్, పవన్ పాల్గొన్నారు.

ఒత్తిడి వీడితేనే.. ఉత్తమ ఫలితాలు

- ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి పరీక్షలు
- భయం వీడేలా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ
- ప్రణాళికాబద్ధంగా చదవాలంటున్న విద్యా నిపుణులు



అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులు

ఎచ్చెర్ల: విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం. ఇక్కడ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. టెన్త్ పూర్తయ్యాక ప్రతి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఏ ఉద్యోగానికైనా పదో తరగతే తొలి అర్హతగా పరిగణిస్తారు. అందుకే ప్రతి విద్యార్థి టెన్త్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి. ప్రతి సబ్జెక్టును రివిజన్ చేసుకుంటే విజయం సులువవుతుంది. అదే సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రభుత్వం పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తోంది.

ప్రత్యేక తరగతులు..

ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అల్లినగరం, ఎచ్చెర్ల తదితర పాఠశాలల్లో పనివేళలు ముగిశాక సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో శిక్షణ ఇస్తున్నారు. స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పరీక్షల ఆవశ్యకతను వివరిస్తున్నారు. మొబైల్ గేమ్స్, సోషల్‌మీడియా పోస్టులు, కొత్త సినిమా కబుర్లు, క్రికెట్‌మ్యాచ్‌లు వంటి జోలికెళ్లకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు. ఈ కొద్ది సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని బోధిస్తున్నారు. నెలల తరబడి నేర్చుకున్న పాఠాలను ప్రణాళికాబద్ధంగా పునశ్చరణ చేసుకోవాలని చెబుతున్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.

మండలం	ఉన్నత పాఠశాలలు	టెన్త్ విద్యార్థులు
ఎచ్చెర్ల	23	1259 మంది
లావేరు	14	637 మంది
జి.సిగడాం	13	605 మంది
రణస్థలం	25	1300 మంది



తరగతి గదిలో బోధిస్తున్న ఉపాధ్యాయులు

సమయం కీలకం..

- సమయాన్ని ఎంత తెలివిగా వాడుకుంటే అన్నిఎక్కువ మార్కులు సాధించవచ్చు. సబ్జెక్టులు, అంశాల ప్రాధాన్యతను గుర్తించి ఉన్న కొద్దిపాటి సమయాన్ని విభజించి కేటాయింపు చేసుకోవాలి.
- పరీక్షలు దగ్గరపడే కొద్దీ చాలామంది గంటల తరబడి పుస్తకాల ముందు కూర్చుంటారు. అలా కాకుండా అప్పుడప్పుడు స్వల్ప విరామం తీసుకుంటే మెదడుపై ఒత్తిడి తగ్గుతుంది.
- చాలామంది తమకు రాని ప్రశ్నలపై ఎక్కువగా దృష్టి పెట్టి వచ్చిన వాటిని పట్టించుకోరు. ఎంత బాగా నేర్చుకున్న సమాధానాలైనా కొన్ని రోజులకు మరిచిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి విద్యార్థులు నేర్చుకున్న సమాధానాలను తరచూ రివిజన్ చేస్తుండాలి.
- ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయగలరు. ప్రిపరేషన్‌లో పడి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకూడదు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. తగిన నిద్ర, క్రమం తప్పకుండా కొద్ది సమయం వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

చేతిరాత ముఖ్యం



రివిజన్ చేయడంతో పాటు ప్రశ్న, జవాబులను రెండు, మూడు సార్లు రాస్తే పూర్తి స్థాయిలో గుర్తుంటుంది. ప్రశ్నను బాగా చదివి అర్థం చేసుకొని సమాధానాలు రాయాలి.

– ఎ.రాజశేఖర్ హిందీ టీచర్, అల్లినగరం హైస్కూల్

రాత్రిళ్లు ఎక్కువగా మేల్కోవద్దు



కష్టపడి చదవాలని రాత్రిళ్లు ఎక్కువగా మేల్కొని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. పౌష్టికాహారం తినాలి. సినిమాలు, టీవీలు, సరదాలకు కొన్ని రోజులు దూరంగా ఉండాలి.

– ఎస్.నరసింహమూర్తి, ఇంగ్లీష్ టీచర్, అల్లినగరం హైస్కూల్

ఆత్మవిశ్వాసంతో రాయాలి..



ఇతరులతో పోల్చుకుని నిరుత్సాహ పడకూడదు. విజయం సాధ/ ంచబోతున్నామని భావించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. సామర్థ్యాన్ని గుర్తించి ప్రశ్నలను ఎంపిక చేసుకోవాలి.

– ఎం.రేణుకాదేవి, తెలుగు టీచర్, అల్లినగరం హైస్కూల్

మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మీసాల సత్యవతి

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రోగులకు ఇంటి వద్దకే వెళ్లి వైద్యసేవలు అందించడం గొప్ప విషయమని ఎంపీపీ మీసాల సత్యవతి అన్నారు. గురువారం మండల వైద్యాధికారి పొన్నాడ హరితశ్రీ అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఆస్పత్రి కమిటీ సభ్యురాలు పున్నాన సోనియా తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రణస్థలం: లంకపేట కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో 6, 11వ తరగతుల్లో ప్రవేశాలకు, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 27 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. అనాథలు, డ్రాపౌట్లు, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాలికలు అర్హులని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 99089 38021 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పంట నష్టాలను పరిశీలిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట నష్టాల వివరాలను క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ల ద్వారా తెలుసుకుంటున్నామని రణస్థలం వ్యవసాయశాఖ ఏడీఏ వి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో పంట నష్టాలపై అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న రైతులకు నష్టం కలిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రణస్థలం, నగరంపాలెం, వెంకటరావుపేట, రావాడ, బంటుపల్లి, పాతర్లపల్లితో పాటు పలు పంచాయతీల్లో మొక్కజొన్నకు నష్టం వాటిల్లిందన్నారు. సమావేశంలో రణస్థలం ఏఓ డి.విజయభాస్కర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయం



ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అవార్డులు అందజేస్తున్న టీబీ నోడల్ అధికారి డాక్టర్ కిశోర్

లావేరు: క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని టీబీ యూనిట్ నోడల్ అధికారి డాక్టర్ వి.కిశోర్, మురపాక పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సంధ్య అన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మురపాక పీహెచ్‌సీ వద్ద గురువారం వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. టీబీ నిర్మూలనలో ఉత్తమ సేవలు అందించిన ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరు ఎంఎల్ హెచ్‌పీ సీహెచ్ సాయిశిరీష, చిలకపాలేం ఏఎన్‌ఎం ధనాంజలి, రణస్థలం మండలం సంచాం ఆశ కార్యకర్త రమణమ్మలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉంటే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తయ్యేవరకూ ప్రతి నెలా పౌష్టికాహారం నిమిత్తం రూ.500 ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఆర్.శ్యామ్‌సుందర్, టీబీ యూనిట్ అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుకు సిద్ధంకావాలి



ఎస్‌ఎంపురంపేటలో సిద్ధం చేసిన నవధాన్యాల కిట్లు

ఎచ్చెర్ల క్యాంపస్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నవధాన్యాల సాగుకు సిద్ధం కావాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మాస్టర్ ట్రైనర్ జి.లక్ష్మునాయుడు పిలుపునిచ్చారు. దోమాం పంచాయతీ ఎస్ ఎంపురంపేటలో 30 రకాల విత్తనాలు కలిపిన కిట్లను గురువారం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు ముందు వేసవి దుక్కుల్లో నవధాన్యాలు సాగు చేసి, పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించాలని సూచించారు. నవధాన్యాల వల్ల భూమిలో కర్బనం పెరిగి నేల సారవంతమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు మెంట ధనుంజయ, హరేరామ్, శ్రీదేవి పాల్గొన్నారు.

వెంకన్న ఆదాయం రూ.2.75 లక్షలు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: గురజాతీపేటలోని నారాయణ తిరుమల కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి హుండీ కానుకల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 70 రోజుల వ్యవధికి గాను రూ.2,75,977 వచ్చినట్లు ఈఓ శ్యామలరావు ప్రకటించారు. కార్యక్రమంలో ఈఓ జి.గురునాథరావు, ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు, వేంకటేశ్వర సేవాదళ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని సింగుపురం క్రీడా మైదానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు ఉపాధి హామీ వేతనదారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, బగ్గు అప్పారావు, గుండ మోహన్, బొబ్బాది చంద్రమౌళి, నక్క శంకర్, వాటుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

22 మందికి కంటి శస్త్రచికిత్సలు



శస్త్రచికిత్సలకు బయలుదేరుతున్న అవ్వాతాతలు

శ్రీకాకుళం రూరల్: డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత కార్యక్రమంలో భాగంగా గూడేం గ్రామానికి చెందిన 22 మంది అవ్వాతాతలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలకు తరలించినట్లు ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కే దాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అలికాంలో ఎన్ఎస్ఎస్ శిబిరం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయాధికారులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని అలికాం గ్రామంలో నైరా వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ జోగినాయుడు మాట్లాడుతూ ఈ నెల 29 వరకూ శిబిరం కొనసాగుతుందని చెప్పారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ఆవశ్యకత, వ్యవసాయ శాఖ ద్వారా అందించే ప్రోత్సకాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి.ఎస్.రాయ్, సర్పంచ్ రంది అప్పారావు, వ్యవసాయ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం



రణస్థలం: భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



లావేరు: అదపాక హైస్కూల్‌లో విప్లవకారుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ ప్రతినిధులు



జి.సిగడాం: పెంట ప్రాథమికోన్నత పాఠశాలలో భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది బలిదానాలు చేశారని, అందులో విప్లవ విద్యార్థి భగత్‌సింగ్ తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీకాకుళం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శివ, అఖిల్, కుమార్, అరవింద్, రాజు, బాలాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు అన్నారు. పైడిభీమవరంలోని సీఐటీయూ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన పార్లమెంటుపై పొగబాంబులతో దాడి చేసి బ్రిటీష్ వారిని భయపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌలు రైతులు సంఘం నాయకులు వెలమల రమణ, సీఐటీయూ నాయకులు గొర్లె కృష్ణ, వెంపడాపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: ధర్మవరంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ఉపాధ్యాయులు

– ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో షహీద్ భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎల్ఐసీ ఉద్యోగి టీకె ఆచారి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో కె.ప్రకాష్, కె.సూర్యనారాయణ, బి.జగదీష్, నందీశ్వరరావు, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: దేశ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవకారులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు త్యాగాలు మరువలేనివని వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, అదపాక హైస్కూల్ హెచ్‌ఎం వి.సత్యనారాయణ అన్నారు. లింగాలవలసలోని జగనన్న ప్రజాసంకల్పం కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గిరిధర్, మాజీ సర్పంచ్‌లు గొర్లె రామినాయుడు, శివాంగం నాగరాజు, నాయకులు దంగుడుబియ్యపు మురళీ, యందవ శ్రీనివాసరావు, మీసాల నారాయణరావు, దన్నాన రాంబాబు, లంక రాము, పతివాడ గురునాయుడు, బుల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లావేరు: లింగాలవలసలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జి.సిగడాం: కొత్తపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్, పొదిలాపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ధర్మారావు, కోనారి నారాయణప్పుడు, బొల్లా శ్రీనివాసరావు, గొర్లె శేఖర్, గిడిజా చంద్రరావు, కేశ్వరరావు, బోనెల గౌరీశ్వరరావు, మక్క శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.